క్లుప్తంగా

నేడు జగనన్న పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

● వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్



సింగరాయకొండ: కొండపి నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో శని వారం జగనన్న పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. వేడుక లను పండగలా జరుపుకోవాలని, సేవా కార్య క్రమాలు నిర్వహించాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛభారత్ పితామహుడు బాబా

కనిగిరి రూరల్: స్వచ్ఛభారత్ పితామహుడు, తొలి సంఘసంస్కర్త సంత్ గాడ్గే బాబా అని బీసీ ఐక్యవేదిక నాయకులు పల్ల మాలకొండల రావ్, దేవరాజు గట్టు శివ కాశయ్య, బొప్పరాజు సుబ్బారావు అన్నారు. శుక్రవారం స్థానిక బీసీ ఐక్య వేదిక కార్యాలయంలో నిర్వహించిన గాడ్గే బాబా 69వ వర్ధంతి వేడుకల్లో మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం పరితపించిన సాం ఘిక విప్లవకారుడు గాడ్గే బాబా అన్నారు. బీసీ సంఘ నాయకులు పట్నం నరసింహారావు, చింతలపూడి వాసుదేవరావు, గురు ప్రసాద్, కోమటికుంట్ల బాబురావు, ఉదయగిరి చంద్ర, బాలుడు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

సీఎస్‌పురం (పామూరు): పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీ యమని సీఎస్‌పురం జెడ్పీ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం పోతురాజు అన్నారు. 1994- 95 బ్యాచి పూర్వ విద్యార్థులు సహకారంతో 84 మంది విద్యార్థులకు యూటీఎఫ్ టెస్ట్ పేపర్లు ఉచితంగా పంపిణీ చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పేద విద్యార్థు లకు ఇలాంటి ఉచిత మెటీరియల్ పంపిణీ చేయడం ద్వారా పేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడుతుంద న్నారు. కార్యక్రమంలో వెంకటరామయ్య, పూర్వ విద్యార్థులు షమ్మీ కె. రమేష్ వెంక ట్రావు, గజ ఉన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు అండగా ఉంటా

● మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ కొండపి నియోజ కవర్గ ఇన్‌చార్జిగా తానే ఉంటానని, కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నూతన కమిటీల నియామకంలో భాగంగా మర్రిపూడి మం డల నాయకులు, కార్యకర్తలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే ప్రాణమన్నారు. నాయకులు వస్తుంటారు..పోతుంటారని, కార్యకర్తలే శాశ్వతమ న్నారు. అటువంటి కార్యకర్తలకు అండగా ఉండా ల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. 2019 ఎన్నికల్లో పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా చేసుకునేందుకు కార్యకర్తలు ఎంత కసిగా ఉండి అఖండ మెజారిటీని కట్టబెట్టారో రాబోయే 2029 ఎన్నికల్లో కూడా అదే కసితో జగన్‌మోహ న్‌రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెడతారని ధీమా వ్యక్తం చేశారు.

మోసం చేయడం చంద్రబాబు నైజం

ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజమని, ఈ విషయం రెండోసారి కూడా ప్రజలకు అర్థమైంద న్నారు. 2014 ఎన్నికల్లో షరతులు లేకుండా రుణ మాఫీ చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని, కానీ షరతులతో కూడిన రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. ఇప్పుడేమో అన్నదాత సుఖీభవ పథకం కిం ద ఒక్కో రైతుకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించి తీరా అధికారంలోకి వచ్చినా ఆ ఊసే లేదన్నారు. మరోపక్క మోదీ తాను ఇస్తానన్న నగదును రైతుల ఖాతాల్లో జమ చేశారని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ గుర్తు చేశారు.

విజన్ పేరుతో హడావుడి

అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ చంద్రబాబు విజ న్..అంటూ హడావుడి చేయటం అలవాటని సురేష్ దుయ్యబట్టారు. 1996లో అధికారంలోకి వచ్చిన ప్పుడు 2020 విజన్ అంటూ హడావుడి చేశాడని, అప్పుడు ఏం చేయలేదని, ఇప్పుడు మళ్లీ 2047 విజన్ అంటూ హడావుడి చేస్తున్నారని విమర్శిం చారు. ప్రజలు చంద్రబాబుకు అధికారం ఇచ్చింది 5 సంవత్సరాల కాలం అయితే ఆ సమయంలో తానేం చేస్తాడో చెప్పకుండా ప్రజలను మభ్యపెట్టేం దుకు విజన్ అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో చంద్రబాబు ఎవరినీ వద ల్లేదని, అందరికి అదిస్తా.. ఇదిస్తా అంటూ మాయ మాటలు చెప్పాడని, ఇప్పుడేమో భయం వేస్తుం దని చెబుతూ ప్రజల్ని మభ్యపెట్టే పనిలో పడ్డాడని, హామీ ఇచ్చేటప్పుడు ఆ పథకాలు ఇవ్వగలమో లేదో చంద్రబాబుకు తెలియదా..అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మానిఫెస్టోను భగవ ద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించారని, ఆ ప్రకారం పథకాలు అందించారన్నారు. ఉచిత గ్యాస్ సిలిం డర్లు ఇస్తున్నామని ప్రకటించారని, ఇప్పుడేమో లబ్ధిదారుల ఖాతాల్లో మోదీ సబ్సిడీ నగదు 21 రూపాయలు జమ అవుతున్నాయేగానీ చంద్రబాబు ఇస్తానన్న నగదు మాత్రం జమ కావటం లేదని విమర్శించారు. అమ్మ ఒడి పథకం డబ్బులు ఎప్పుడు ఇస్తారో అర్థం కావటం లేదని, మళ్లీ బాబును నమ్మి మోసపోయామని ప్రజలు చెబు తున్నారన్నారు. నియోజకవర్గంలో నాయకులు సమష్టిగా పని చేసి పార్టీ అభ్యున్నతికి పాటుపడతా రని, గ్రూపులకు అవకాశం లేదని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కొండపి గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తానని మాజీ మంత్రి సురేష్ ధీమా వ్యక్తం చేశారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.



నాయకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

అర్హులకు పథకాలన్నీ అందజేయాలి

పామూరు: పథకాలన్నీ అర్హులకు అందేలా చూడాలని ఎంపీపీ గంగసానిలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సంక్షేమ పథకాలు గురించి ముందుగానే సర్పంచులకు, ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వాల ని.. అధికారులు తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటిం చాలన్నారు. సర్పంచ్ సంతకం ఉంటేనే బిల్లులు పాస్ అయ్యేలా చూడాలన్నారు. గైర్హాజరైన అధికా రులకు వెంటనే మెమోంటోలు పంపించి పంపిం చాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి పథకం కూడా అందేలా చూడాలని సూచించారు. ఎంపీడీవో సురేష్, వైఎస్ ఎంపీపీ ఏసురత్నం ఎంపీ టీసీ శ్రీను, శివకుమారి, బొలినేని సురేషు, అధికా రులు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ గంగసాని లక్ష్మి

జగనన్న జన్మదిన వేడుకలకు భారీ ఏర్పాట్లు

- నేడు 4 వేల మందికి చీరల పంపిణీ
- మెగా రక్తదాన శిబిరం
- భారీ కేక్ కటింగ్, అన్నదానం
- సభాస్థలిని పరిశీలించిన వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధి నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుక లకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరగనున్నాయి. ఉదయం 9 గంటలకు కేక్ కటింగ్ అనంతరం సుమారు 4వేల మందికి చీరల పంపిణీ, రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం, పలు సేవాహిత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్థానిక పార్టీ కార్యాలయం సమీపంలో గల ఖాళీ స్థలంలో జగ నన్న జన్మదిన వేడుకల కార్యక్రమాల నిర్వహ ణకు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు సభాస్థలి ప్రాంగణాన్ని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పరిశీలించి మాట్లా డారు. శనివారం జగనన్న జన్మదిన వేడుకలు విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, పార్టీ శ్రేణు లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కటికల వెంకటరత్నం, గోవర్ధన్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, గొబ్బెల్ల శ్రీను, ఏడు కొండలు రెడ్డి, రసూల్, ఏటీఆర్, ఆవుల భాస్కర్ రెడ్డి, మహేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించాలని మం డల పార్టీ అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ మండల సీనియర్ నాయకులు గాయం బల రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పం పిణీ చేస్తారన్నారు. పార్టీ మండల నాయ కులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గృహసారధులు, అభిమానులు భారీగా తరలి రావాలని కోరారు. కార్యక్రమం ఉదయం 1.30 గంటలకు జరుగుతుందన్నారు.

సీఎస్‌పురం (పామూరు): స్థానిక వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం 8 గంటలకు మాజీ ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఎం పీపీ, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంస్థ అధ్యక్షుడు కార్యకర్తలు జగ నన్న అభిమానులు పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య కోరారు.

పీసీపల్లి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగ న్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించేందుకు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎం పీపీలు, అభిమానులు, భారీగా తరలివచ్చి పార్టీ కార్యాలయంలో హాజరు కావాలని కోరారు. అనంతరం కనిగిరిలో కూడా విజ యవంతం చేయాలని పార్టీ కన్వీనర్ గోప వరపు బొరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



అమిత్‌షాని బర్తరఫ్ చేయాలి



కనిగిరి: మాట్లాడుతున్న డీహెచ్ పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్

కనిగిరి రూరల్: కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్య దర్శి పందిటి మోహన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఒక కేంద్ర మంత్రిగా ఉండి రాజ్యాంగ పదవులు అనుభవిస్తూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవహేళన చేయడంపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రపంచంలోనే అత్యంత గౌరవించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని... ఆయన్ను అవహే ళన చేస్తే బహుజనులు చూస్తూ ఊరుకోరన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాలవరయ్య, మాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి శాంతరాజు, వాల్మీకి సంఘం నాయకులు నర్సింహులు, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష, కార్యదర్శులు కోటికల బాలబాదుర్ల, కోటపాటి రమణ, పి. కొండ చిన్నయ్య, పలుకూరి భాస్కర్, దారా కొండయ్య, కుందుర్తి వెంకటేశ్వర్లు, దమ్ము శ్రీను, జొన్నలగడ్డ ధర్మేంద్ర పాల్గొన్నారు.

మాజీ మంత్రి సురేష్‌కు కృతజ్ఞతలు



మాజీ మంత్రి సురేష్‌కు కృతజ్ఞతలు చెబుతున్న పుట్టా వెంకట్రావు

టంగుటూరు: వైఎస్సార్ సీపీ బూత్ కమిటీస్ విభాగం అధ్యక్షుడిగా నియమితులైన పుట్టా వెంకట్రావు శుక్రవారం మాజీ మంత్రి, ఆ పార్టీ పీఏసీ సభ్యుడు, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను శుక్ర వారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞ తలు తెలిపారు. తనకు పదవి వచ్చేలా చర్యలు తీసుకున్నందుకు మాజీ మంత్రి సురేష్‌ను పుట్టా సన్మానించారు. కార్యక్రమం లో తన్నీరు వీరనారాయణ, దుగ్గిరాల పేర్రా జు, తన్నీరు ఆంజనేయులు, చొప్పర శ్రీనివాసరావు, మద్దిరాల వంశీకృష్ణ పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన కనిగిరి డీఎస్పీ



ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన కనిగిరి డీఎస్పీ

కనిగిరి రూరల్: కనిగిరి డీఎస్పీగా బదిలీపై వచ్చిన ఎం. మహేశ్వరరావు శుక్రవారం జిల్లా పోలీసు కార్యా లయంలో ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి సబ్ డివి జన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియం త్రణ, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై చర్చించారు. సైబర్ నేరాల కట్ట డిపై పలు సూచనలు చేశారు.



వీఓఏ అవకతవకలపై నిగ్గు తేల్చండి

జరుగుమల్లి (సింగరాయకొండ): జరుగుమల్లి మం డలం వావిలేటిపాడు వీఓఏ గ్రూపుల్లో అవకతవకలు జరిగాయో లేదో నిగ్గు తేల్చాలని గ్రామానికి చెందిన డ్వాక్రా గ్రూపు సభ్యులు కలెక్టర్ తమీమ్ అన్సారి యాకు విజ్ఞప్తి చేస్తున్నారు. వీఓఏ గ్రూపుల్లో ప్రధానం స్త్రీనిధి డబ్బులు సుమారు 15 లక్షల రూపా యలు గోల్‌మాల్ జరిగాయని ఆరోపణలు వస్తున్నా యని, డబ్బులు చెల్లిస్తే మళ్లీ చెల్లించాలంటూ అధికా రులు ఒత్తిడి చేస్తున్నారని సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వాస్తవానికి గత ప్రభుత్వ హయాంలో నిబంధనల ప్రకారం 30 గ్రూపులతో వీఓఏ గ్రూపును ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలోని వావిలేటి పాడు వీఏఓ గ్రూపులో 70 డ్వాక్రా గ్రూపులు ఉం డటంతో ఆ వీఓఏను రెండుగా విభజించి వావిలేటి పాడు గ్రూపు-1, 2గా విభజించారు. వావిలేటిపా డు-1కు వీఓఏగా సుదర్శి హిమబిందు, వావిలేటిపా డు-2 గ్రూపుకు వీఓఏగా మంచికంటి సుకన్య బాధ్య తలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం ఈ రెండు గ్రూపు లకు సంబంధించి రూ.21.30 లక్షలు స్త్రీనిధి డబ్బులు చెల్లింపులు జరగాలని రికార్డులు చూపిస్తున్నాయి. వీటిలో హిమబిందు 14.94 లక్షల రూపాయలు, సుకన్య 6.96 లక్షలు చెల్లించాల్సి ఉం ది. సుకన్య చెల్లించాల్సిన మొత్తాన్ని అధికారులు కూడా ధ్రువీకరించారు. హిమబిందు చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి అధికారులు ఎలాంటి నిర్ధారణకు రాలేకపోతున్నారు. వీఓఏ సుకన్య స్పం దిస్తూ తనను విధుల నుంచి తొలగించినందుకు బాధలేదని, అయితే తన గ్రూపులో అవకతవకలు జరిగాయని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అంతే గాక గ్రూపు సభ్యులు నగదు జమ చేసినప్పటికీ మళ్లీ డబ్బులు కట్టాలని తన ఇంటిపైకి పంపుతున్నా రని, సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి వాస్తవం గా అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసు కోవాలని సుకన్య కలెక్టరు తమీమ్ అన్సారియాకు విజ్ఞప్తి చేస్తున్నారు.

హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావుకు అభినందనలు



హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావును అభినందిస్తున్న ఎస్సై నాగమల్లేశ్వరరావు

టంగుటూరు: చెరువులో దూకి ఆత్మహత్యాయ త్నానికి పాల్పడిన వ్యక్తిని ప్రాణాలతో కాపా డిన హెడ్‌కానిస్టేబుల్ వెంకట్రావును ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సింగరాయ కొండ సీఐ హజరత్తయ్య, ఎస్సై నాగమల్లేశ్వర రావు, సిబ్బంది శుక్రవారం అభినందించారు. పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక చెల్లెమ్మతో టకు చెందిన మిరియాల సాయికుమార్ గురు వారం రాత్రి 11 గంటల సమయంలో తన అక్క వల్లూరమ్మతో కుటుంబ విషయాలపై గొడవ పడ్డారు. సాయికుమార్ మనస్తాపం చెం ది చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వల్లూరమ్మ పోలీసులకు సమా చారం అందించగా విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ సిగినం వెంకట్రావు ప్రాణాలకు తెగించి చెరువులో దూకి నీట మునిగిన సాయికుమార్‌ను గాలించి బయటకు తీసి ప్రథమ చికిత్స అందించి ప్రాణాలు కాపాడాడు. అనంతరం చికిత్స కోసం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలిం చారు. హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావును పలువురు అభినందించారు.

పాస్టర్లకు దుస్తుల వితరణ

కనిగిరి రూరల్: క్రిస్మస్ పురస్కరించుకొని పాస్టర్లకు, పేద లకు శుక్రవారం ఎంపీపీ దంతులూరి ప్రకాశం దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యక్రమం జరిగింది. అనంతరం ఎంపీపీ దంతులూరి ప్రకాశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ కస్తూరి రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం

సింగరాయకొండ: దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల లక్ష్యమని జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ అన్నారు. పాతసింగరాయకొండ పంచాయతీ అయ్యప్ప నగర్ గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు 2.98 సెంట్ల రామన్నకుంట, లంబాడీ డొంక ఆక్రమణకు గురైందని జేసీకి ఫిర్యాదు చేయటంతో ఆయన వెంటనే సమస్య పరిష్కరించాలని తహసీల్దార్ టి.రవిని ఆదేశించారు. దీంతో అధికారులు వెంటనే ఆ కుంట వద్దకు వెళ్లి హద్దులు నిర్ణయించే పనిలో నిమగ్నమయ్యారు.

సురేష్‌ను సత్కరించిన శేషారెడ్డి, సుల్తాన్





సురేష్‌ను సత్కరిస్తున్న శేషారెడ్డి,షేక్ సుల్తాన్

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచారం విభాగం అధ్యక్షుడు కనపర్తి శేషారెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సుల్తాన్‌లు శుక్రవారం రాత్రి స్థానిక వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను ఘనంగా సత్కరించారు. తమపై నమ్మకం ఉంచి జిల్లా పదవుల్లో నియమించారని సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా బూత్ కమిటీ అధ్య క్షుడు పుట్టా వెంకట్రావు, మండల అధ్యక్షుడు సామం తుల రవికుమార్‌రెడ్డి, బత్తిన మనోహర్, పిన్నిక శ్రీనివాస రావు, దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ పున్నారావు, షేక్ కరీం, పఠాన్ రియాజ్, యనమల మాధవి, షేక్ రహీం, షేక్ జానీబాషా, వినోద్, షేక్ సలీం పాల్గొన్నారు.

